

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

శుక్రవారం,2 జనవరి 2026

8 పేజీలు


## అంబరాన్నంటిన
# నూతన సంవత్సర సంబరాలు

**- మంత్రి వాసంశెట్టి సుభాష్‌కు శుభాకాంక్షలు తెలిపేందుకు పోటెత్తిన అధికారులు,కూటమి శ్రేణులు**









**రామచంద్రపురం,మేజర్‌న్యూస్ :** నూతన సంవత్సర వేడుకల సందర్భంగా రామచంద్రపురంలోని లలితా నగర్ గ్రౌండ్స్ కోలాహలంగా మారింది. 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యంలను కలిసేందుకు భారీ సంఖ్యలో అధికారులు, కూటమి పార్టీ నాయకులు, వివిధ శాఖల అధికారులు తరలివచ్చారు. ఉదయం నుంచే లలితా నగర్ గ్రౌండ్స్ జనసంద్రంగా మారింది. మంత్రి సుభాష్, వాసంశెట్టి సత్యంలు అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ శుభాకాంక్షలు స్వీకరించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన కార్యకర్తలు, అభిమానులు, అధికారుల కోసం మంత్రి సుభాష్, వాసంశెట్టి సత్యం ఆధ్వర్యంలో ప్రేమపూర్వకమైన భారీ విందు (లంచ్) ఏర్పాటు చేశారు.మంత్రి సుభాష్ ఆప్యాయత పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. వివిధ శాఖల జిల్లా అధికారులు, రామచంద్రపురం ఆర్డిఓ అఖిల,డీఎస్పీ రఘువీర్, అమలాపురం ఆర్డీవో, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు తరలివచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంతరాయ్, ఆయామండలాల అధ్యక్షకార్యదర్శులు, ఉండవెల్లి శివ, కొత్తపల్లి శ్రీనుబాబు, చవ్వాకుల నారాయణమూర్తి, మేడిశెట్టి రవికుమార్, చందమామ వాసు, సలాది నాయుడు, కంచుమర్తి బాబురావు, గరికపాటి సూర్యనారాయణ, కడియాల రాఘవన్, కవల నానాజీ,వళ్ళు అర్జున రావు, పేపకాయల నారాయణరావు, శివల సుబ్రహ్మణ్యం, ఆకుల నారాయణ రావు, జాస్తి విజయలక్ష్మి, గజలక్ష్మి, బల్లలక్ష్మి, దమ్మలపాటి విజయలక్ష్మి, పెద్ద ఎత్తున మహిళలు, క్లస్టర్, బూత్, వార్డు కమిటీ నాయకులు, గ్రామ కమిటీల అధ్యక్షులు, ఆయా గ్రామాల సర్పంచులు, డిసీలు, ఉపాధ్యాయ సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు భారీగా తరలివచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రేషన్ రంగంలో
# విప్లవాత్మక మార్పు

**- కాకినాడలో కిలో రూ.20లకే 'చెక్కి గోధుమ పిండి' పంపిణీ ప్రారంభం**
**- బహిరంగ మార్కెట్ ధర రూ.80..**
**- రేషన్‌లో కేవలం రూ.20 : పౌర సరఫరా సంస్థ చైర్మన్ తోట సుదీర్ శ్రీకారం!**



**ఉమ్మడిగోదావరి జిల్లాల సూర్యబ్యూరో :** రాష్ట్రంలోని పేద మరియు మధ్యతరగతి ప్రజలఆరోగ్యమే పరమావధిగా ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. మారుతున్న ఆహార అలవాట్లకు అనుగుణంగా, ప్రజలకు పోషకాహారాన్నితక్కువ ధరకే అందించాలనే సంకల్పంతో జనవరి 1, 2026 నుండి రేషన్ కార్డుదారులకు "చెక్కి గోధుమ పిండి" పంపిణీని ప్రారంభించింది. కాకినాడ నగరంలో ఈ పథకాన్ని రాష్ట్ర పౌర సరఫరా సంస్థ చైర్మన్ తోట సుదీర్ లాంఛనంగా ప్రారంభించి,కార్డుదారులకు స్వయంగా గోధుమ పిండి ప్యాకెట్లను పంపిణీ చేశారు.

**మార్కెట్ ధరతో పోలిస్తే భారీ ఊరట :**

ఈ సందర్భంగా చైర్మన్ తోట సుదీర్ మాట్లాడుతూ.. "బహిరంగ మార్కెట్లో నాణ్యమైన చెక్కి గోధుమ పిండి ధర కిలోకు రూ.45 నుండి రూ.80 వరకు పలుకుతోంది. కానీ,సామాన్యుడిపైభారం పడకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం కేవలం రూ.20లకే ఒక కిలో పిండిని అందిస్తోంది. ఇది మార్కెట్ ధరతో పోలిస్తే 60 శాతం కంటే ఎక్కువ తక్కువ" అని తెలిపారు. ప్రతి రేషన్ కార్డుదారుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం

- తరువాయి 2లో..

## సేవాపథంలో నూతన సంవత్సరం
# కాకినాడ జిల్లా కలెక్టరేట్‌లో వేడుకలు

**- దివ్యాంగులతో కేక్ కట్ చేసిన కలెక్టర్ షణ్మోహన్..**
**- హాస్టల్ విద్యార్థుల కోసం రూ.30 లక్షల విరాళం!**





**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :** కాకినాడ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం గురువారం నూతన సంవత్సర శోభతో కళకళలాడింది. ఆడంబరాలకు పోకుండా సేవా దృక్పథంతో నిర్వహించిన ఈ వేడుకలు జిల్లా ప్రజలను ఆకట్టుకున్నాయి. జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలికి జిల్లాఅధికారులు, ప్రజాప్రతినిధులు మరియు సామాన్య ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

**మానవీయత చాటుకున్న కలెక్టర్**

వేడుకల్లో భాగంగా కలెక్టర్ షణ్మోహన్ రాయుడు పాలెం ఉమా మనోవికాస కేంద్రం మరియు సామర్లకోట 'సిరి' మానసిక దివ్యాంగుల పాఠశాల చిన్నారులతో కలిసి కేక్ కట్ చేశారు. చిన్నారులతో సరదాగా గడుపుతూ వారిలో ఉత్సాహాన్ని నింపారు. అన్నవరం దేవస్థానం వేద పండితులు కలెక్టర్ కు వేద ఆశీర్వచనాలు పలికారు.

- తరువాయి 2లో..

## విద్యార్థులతో నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్న విప్ నాయకర్





**నరసాపురం,మేజర్ న్యూస్ :**నియోజకవర్గ శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని విద్యార్థుల మధ్య ఆహ్లాదకరంగా గడిపారు.గురువారం స్టేషన్‌పేటలోని గురుకుల పాఠశాలను సందర్శించిన బొమ్మిడి నాయకర్ అక్కడి విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డించి,వారితో కలిసి భోజనం చేయడం ద్వారా ఆప్యాయతను చాటుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులే దేశ భవిష్యత్తు అని,వారి విద్యాభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా కట్టుబడి ఉందని అన్నారు.విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాల ని ఆకాంక్షించారు. స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో కూడా నాయకర్ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక జనసేన పార్టీఇదిలా ఉండగా కాపు కార్పొరేషన్ ఛైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు నివాసం అభిమానులతో కిక్కిరిసిపోయింది.నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు పెద్ద ఎత్తున హాజరయ్యారు.ఈ కార్యక్రమాల్లో వైయస్ బాబులు,బందెల రవీంద్ర,కోటిపల్లి వెంకటేశ్వరరావు, మైలా వసంతరావు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్‌యు పాకెట్ క్యాలెండర్ విడుదల చేసిన డిఇఓ



**ఏలూరు,మేజర్ న్యూస్ :** పి.డి.ఎస్.యు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పోకెట్ క్యాలెండర్ జిల్లా విద్యాశాఖ అధికారి అయినటువంటి ఎం.వెంకట లక్ష్మమ్మ విడుదల చేశారు.ఈ సందర్భగా కార్యక్రమంలో పాల్గొన్నటువంటి పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షుడు కాకినాని మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కూడా విద్యార్థులకి అందించడం కోసం ఈపాకెట్ క్యాలెండర్‌ని తీసుకురావడం జరిగిందని నాని తెలిపారు. ఈవిద్యా సంవత్సరంలో కూడా విద్యారంగ సమస్యల పరిష్కారానికై అలుపెరుగని పోరాటం పి.డి.ఎస్.యు విద్యార్థి సంఘం చేస్తుందని నాని తెలిపారు. అదేవిధంగా విద్యార్థి లోకానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు నగర్ ప్రధాన కార్యదర్శి సొంగా సునీల్ కుమార్, కమిటీ సభ్యుడు సిహెచ్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య నారాయణడుగా శ్రీ స్వామివారు



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:**దివ్యనగరంలో వేంచేసియున్న శ్రీఅష్టభుజలక్ష్మీ నారాయణస్వామివారి (చిన్న గోపురం) సన్నిధిలో శ్రీధనుర్మాసవ్రత మహోత్సవాలలో భాగంగా 17వ రోజున ఆలయ అర్చకులు కరి పవన్ స్వామి శ్రీ స్వామివారిని మత్స్య నారాయణడుగా అలంకరించి ఆగమోక్తంగా పూజలు నిర్వహించారు.శ్రీమాన్ రంగనాథ స్వామి వారు తిరుప్పావై ప్రవచనం చేశారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.ఆలయ కార్యనిర్వహణాధికారి బిరుదుకోట శంకర్,ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ రేపాక ప్రవీణ్ భాను, ట్రస్టు బోర్డు సభ్యులు వరదా శేషకుమార్,మల్లవోలు సురేష్,కాసాని శశి రేఖ, మైగాపుల పద్మజ,ధనుర్మాస కమిటీ సభ్యులు నున్న కోటి, మాజెటి రాంబాబు, మద్దుల లక్ష్మి,మామిడి బాబు ఏర్పాట్లు చేశారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బాలరాజు





**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** నియోజకవర్గ ప్రజలకు, కూటమి నాయకులకు, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన శాసనసభ్యులు చిర్రి బాలరాజు. గురువారం బర్రింకల పాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. నియోజకవర్గంలోని ఏడు మండలాల నుండి ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలు భారీ సంఖ్యలో హాజరై పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజుకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి ఎమ్మెల్యే బాలరాజుని శాలువాలతో సత్కరించి, పూల మొక్కలు, పుస్తకాలు పెన్నులు అందజేసి ఆత్మీయంగా అభినందించారు. వచ్చిన ప్రతి ఒక్కరిని ఎమ్మెల్యే బాలరాజు ఆప్యాయంగా పలకరిస్తూ నూతన సంవత్సర శుభకాంక్షలు తెలిపారు.

అనంతరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో రాష్ట్ర ప్రజలందరికీ మంచి జరగాలని కోరుకుంటున్నట్లు ప్రకటించారు.

ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రజలు,కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సంవత్సరంలో ప్రజల ఆశయాలకు అనుగుణంగా మరింత అభివ ృద్ధి దిశగా పనిచేస్తామని ఆయన పేర్కొన్నారు.

# రేషన్ రంగంలో విప్లవాత్మక మార్పు

మొదటిపేజి తరువాయి

చేసుకోవాలని ఆయన కోరారు.

గోధుమ పిండితో ఆరోగ్య సిరి – పోషకాల గని : ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఈ చెక్కి గోధుమ పిండి కేవలం చౌకగా మాత్రమే కాదు, అత్యంత బలవర్ధకమైనది కూడా.

**ఇందులో ఉన్న పోషక విలువలు ఇవే :**

శక్తి ప్రదాత : కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్లు మరియు బి–కాంప్లెక్స్ విటమిన్లు శరీరానికి దీర్ఘకాలిక శక్తినిస్తాయి.వ్యాధి నిరోధకత: ఇనుము, మెగ్నీషియం, జింక్ వంటి ఖనిజాలు రక్తహీనతను నివారించి రోగనిరోధక శక్తిని పెంచుతాయి.

జీర్ణక్రియ:అధిక ఆహారతంతు జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. దీర్ఘకాలిక రోగాల నియంత్రణ: డయాబెటిస్ నియంత్రణకు, గుండె ఆరోగ్యం మెరుగుపరచడానికి మరియు ఎముకల బలానికి ఇది ఎంతో ఉపకరిస్తుంది.ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా పౌర సరఫరా అధికారి, ఆర్.ఎస్.ఎస్. సత్యనారాయణ రాజు,పౌర సరఫరా ఉప తహశీల్దార్ శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే జనసేన పార్టీ నాయకులు స్వామి, సత్య, రెడ్నం రాజా మరియు ఇతర ప్రముఖులు పాల్గొని ప్రభుత్వ నిర్ణయాన్ని అభినందించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే బియ్యం, రాగులు, జొన్నలు ఉచితంగా అందుతుండగా, ఇప్పుడు గోధుమ పిండి కూడా చేరడంతో కార్డుదారుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని లక్షలాది మంది పేద కుటుంబాలకు నాణ్యమైన పోషకాహారం అందుబాటులోకి వచ్చినట్లయింది.

## సేవాపథంలో నూతన సంవత్సరం

## కాకినాడ జిల్లా కలెక్టరేట్‌లో వేడుకలు

మొదటిపేజి తరువాయి

**సత్సంకల్పానికి అండగా దాతలు రూ.30 లక్షల సేకరణ..**జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థులకు కనీస వసతులు కల్పించాలనే కలెక్టర్ షాన్మోహన్ పిలుపునకు అనూహ్య స్పందన లభించింది. అధికారుల నుంచి సామాన్యుల వరకు దాతలు స్పందించి సుమారు రూ.30 లక్షల రూపాయల నగదును, చెక్, డిడి, క్యూఆర్ కోడ్ రూపంలో విరాళంగా అందించారు. పుష్పగుచ్ఛాలకు బదులుగా పేద విద్యార్థుల కోసం నోట్ పుస్తకాలు, టవల్స్ వంటి ఉపయోగకరమైన వస్తువులను కలెక్టర్‌కు అందజేయడం విశేషం. ఈ సందర్భంగా కలెక్టర్ షాణ్మోహన్ మాట్లాడుతూ..2026లో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, అందరి సమిష్టి భాగస్వామ్యంతో కాకినాడ జిల్లాను అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా నిలుపుతామని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో జడ్పీ ఛైర్మన్ విపర్తి వేణుగోపాలరావు, జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, అసిస్టెంట్ కలెక్టర్ మనీషా, డీఆర్వో వెంకటరావు, ఆర్డీవోలు, కమిషనర్ ఎన్వీవీ సత్యనారాయణ మరియు వివిధ శాఖల అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ నూకాలమ్మ అమ్మవారి ఆలయంలో నూతన సంవత్సర వేడుకలు

**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ నూకాలమ్మ అమ్మవారి ఆలయంలో గురువారం అమ్మవారు ఆంగ్ల నూతన సంవత్సర సందర్భంగా విశేషాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు ప్రధాన అర్చకులు కాళ్ళకూరి శంకర మహేష్ శర్మ బృందం నిత్య పూజ కైకర్యాలు నిర్వహించారు ఆలయ శాశ్వత చైర్మన్ డాక్టర్ రాజాన సత్యనారాయణ (పండు)కు ఆలయ కమిటీ సభ్యులు సేవా బృందంల సభ్యులు భక్త మహాజనులు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ఆలయ ఆవరణలో మొక్కను నాటించారు భక్తులకు మిఠాయిలు ప్రసాదాలు అందజేశారు.

డాక్టర్ రాజాన (పండు) మాట్లాడుతూ ఈనెల రెండవ తేదీ శుక్రవారం పంచామృత అభిషేకాలు జరుగుతాయని తెలిపారు. అమ్మవారి వెండి చీర తయారీకి దాతలు,భక్తులు ధన రూపంలో,వెండి రూపంలో సమర్పించాలని కోరారు.ప్రముఖ ఆధ్యాత్మికవేత్త కెఎల్ ఎన్ ధన కుమార్ మాట్లాడుతూ ఈనెల 2వ తేదీ శుక్రవారం సాయంత్రం 4 గంటల నుండి ఆలయ యాగశాల నందు 83వ చండీయాగం జరుగుతోందని తెలిపారు.ఈ హోమంలో పాల్గొనదలచిన భక్తులు ఆలయ కార్యాలయంలో పేర్లు నమోదు చేయించుకోవాలని తెలిపారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి





**– ప్రభుత్వ ఆసుపత్రి సందర్శించిన ఐటీడీఏ పివో**

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించి, వ్యాధులకు మందులు అందజేయాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ సంబంధిత వైద్య అధికారులను ఆదేశించారు. రంపచోడవరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని గురువారం ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ సందర్శించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి, నూతన సంవత్సరం సందర్భంగా వివిధ రకాల ఫ్రూట్స్ ప్రాజెక్ట్ అధికారి అందజేశారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ ఏరియా ఆసుపత్రికి వచ్చిన రోగులకు వెంటనే వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించి, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన ఆదేశించారు. ఆస్పత్రిలో ఎంతమంది గర్భిణీ స్త్రీలు ఉన్నది, ఎంతమంది బాలింతలు ఉన్నది అదేవిధంగా మొత్తం ఆసుపత్రిలో ఎంతమంది పేషెంట్లు ఉన్నది డాక్టర్లతో మాట్లాడి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో వైద్యాధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. వివిధ వ్యాధులకు సంబంధించిన మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ఆసుపత్రి ప్రాంగణంలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన అన్నారు. ఆసుపత్రిలో వైద్య సేవలు ఏ విధంగా అందుతున్నది, కొన్ని వార్డులలో వైద్య సేవలు పొందుతున్న పేషంట్లను ప్రాజెక్ట్ అధికారి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ సూర్యప్రకాశరావు, వైద్యాధికారి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో 4న జరుగనున్న సిఐటియు జాతీయ మహా సభలకు తరలిరండి

**– సమస్యలు పరిష్కారానికి నూతనుత్తేజంతో పోరాటాలకు సిద్ధం కావాలి**

**– బిల్డింగ్ వర్కర్స్ జిల్లా కార్యదర్శి రామరాజు**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** విశాఖలో ఈ నెల నాలుగున జరగనున్న సీఐటీయూ జాతీయ మహా సభలకు కార్మికులు పెద్ద ఎత్తున తరలి రావాలని సీఐటీయూ జిల్లాకార్యదర్శి పుట్టా రామరాజు అన్నారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు నేపథ్యంలో భవన నిర్మాణ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం నూతన ఉత్తేజంతో పోరాటాలకు సిద్ధం కావాలని భవన నిర్మాణ కార్మికుల సంఘం పోలవరం జిల్లా కార్యదర్శి పి రామరాజు కోరారు. గురువారం స్థానిక తాపీ మేస్త్రిల సంఘం సమావేశ మందిరంలో తాపీ మేస్త్రిల నెలవారి సమావేశం సంఘ అధ్యక్షులు సిగిరెడ్ల వీరబాబు అధ్యక్షతన జరిగింది. తొలుత కార్మికులు నూతన సంవత్సరం పురస్కరించుకొని కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన బిల్డింగ్ వర్కర్స్ జిల్లా నాయకులు రామరాజు మాట్లాడుతూ. తమ సమస్యలు పరిస్కారం కోసం నూతన ఉత్తేజంతో పోరాటాలకు సిద్ధం కావాలని రామరాజు పిలుపు నిచ్చారు. భవన నిర్మాణ కార్మికులు నిత్యం అనేక సమస్యలతో సతమాతమవుతున్నారన్నారు. ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం సంక్షేమ బోర్డు ద్వారా వచ్చే క్లైములు, సంక్షేమ పథకాలు అమలు చేయాలని సంక్షేమ బోర్డు పునరుద్దించాలని రెక్కాడితే గాని డొక్కాడని భవన నిర్మాణ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాపీ మేస్త్రి సంఘం నాయకులు ఎన్ అచ్చారావు, పి.బుజ్జి,అప్పారావు, అప్పన్నబాబు,బి.బుజ్జి, సత్తిబాబు, పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# మంత్రి దుర్గేష్ చేతుల మీదుగా బహుజన టీచర్స్ డైరీ విడుదల



**పెరవలి,మేజర్న్యూస్:** బహుజన టీచర్స్ అసోసియేషన్ టీచర్స్ డైరీ నీ జనవరి 1 వ తేదీ గురువారం ఆంధ్రప్రదేశ్ పర్యాటక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందులదుర్గేష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా బహుజన్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరవలి మండలం కానూరు గ్రామానికి చెందిన వెన్న రవి కుమార్ మరియు కానూరు హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు నేతల విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని బాధితులకు ఆర్థిక సాయం అందజేసిన జమాల్




**కూనవరం, మేజర్ న్యూస్ :** పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కూనవరం మండలం కూనవరం శివాలయం వీధిలో వేములపల్లి రామారావు ఇల్లు ఎవరు లేని సమయంలో ఇల్లు ప్రమాదం చేత పూర్తిగా కాలిపోవడంతో సామాన్లు ఏమి తీయలేని పరిస్థితి కలిగింది. కట్టు బట్టలతో నిరాశ్రయులయిన వేములపల్లి రామారావు కుటుంబం విషయం తెలిసిన వెంటనే జె కె ట్రస్టు చైర్మన్ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఎస్కే జమాల్ ఖాన్ హుటా హుటిన కూనవరం చేరుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా 50 కేజీల బియ్యం 5000 రూపాయలు ఇవ్వడం జరిగింది. ఇంటికి సరిపోయే రేకులు పైపులు ఇస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఎక్కడ ఆపద ఉన్న నేనున్నాను అంటూ ముందుకు వచ్చే మన ఆప్త బాంధవుడు జమాల్ ఖాన్ వారు ఎప్పుడు ఎల్లవేళలా ఆర్య ఆరోగ్యాలతో ఉండాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నాని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలవరంమండల పార్టీ అధ్యక్షులు ఎడవల్లి భాస్కరరావు, ప్రధాన కార్యదర్శి పొడియం అప్పారావు, ఉపాధ్యక్షులు చెలికాని ఉమామహేశ్వర రావు ,జె కె ట్రస్ట్ నెంబర్స్ పాల్గొనడం జరిగింది.

# ఎమ్మెల్సీ రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు





**పెరవలి, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు పెరవలి మండలం లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు వంక రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. జనవరి 1వ తేదీ గురువారం వేకువ జామున గడుగొయ్యల వివేకానంద స్వామి ఆధ్వర్యంలో వేద పండితులు రవీంద్రనాథ్ కుటుంబ సభ్యులకు వేదమంత్రోచ్చారణలతో దీవెనలు అందించారు. ఈ కార్యక్రమంలో పెరవలి మండలం లయన్స్ క్లబ్ సభ్యులతో పాటు జిల్లా నలుమూలల నుండి వివిధ లయన్స్ క్లబ్బుల సభ్యులు, రవళి స్పిన్నర్స్ సిబ్బంది, ఇండియన్ హేయిర్ ఇండస్ట్రీస్ సిబ్బంది, ఎస్వీఆర్ స్పిన్నర్స్ సిబ్బంది తరలివచ్చి వంక రవీంద్రనాథ్, రాజకుమారి, వంక రఘువీర్, వంక శ్రావ్య, రవళి లకు పుష్పగుచ్చాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ మాట్లాడుతూ 2026వ సంవత్సరం అందరికీ సత్ఫలితాలు ఇచ్చే సంవత్సరం కావాలి అన్నారు. ప్రజలందరూ సుఖశాంతులు, మంచి ఆరోగ్యంతో ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలో జిల్లా నలుమూలల నుండి తరలివచ్చిన లయన్స్ సభ్యులతో పాటు వైసిపి కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, పెరవలి మండలం లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు గడుగొయ్యల వివేకానంద స్వామి, పాస్ట్ ప్రెసిడెంట్ మణితేజ, సెక్రెటరీ సలాది ఉదయభాస్కరరావు, డైరెక్టర్లు దేవరపు ఏడుకొండలు, పొప్పప్పు హరేరామ్ ప్రసాద్, యాతం రామకృష్ణ, వివిధ సంఘాల ప్రతినిధులు, అభిమానులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678

అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ,
ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు,
మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే
సంప్రదించండి. సెల్ : 9032209779

# ఆయురారోగ్యాలతో మంచిసేవలు అందించాలి






**– నూతన సంవత్సర వేడుకల్లో ఐటీడీఏ పిఓ స్మరణ్ రాజ్**

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** కొత్త సంవత్సరంలో ఏజెన్సీ ప్రాంతంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బచ్చు స్మరణ్ రాజ్ పేర్కొన్నారు. గురువారం స్థానిక ఐటిడిఏ కార్యాలయంలో ఏజెన్సీలో వివిధ శాఖల అధికారులతో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ ఈసంవత్సరం బాగా వర్షాలు పడి మంచి పంటలు పండి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, అధికారులు, ఉద్యోగులు మంచి ఆయురారోగ్యాలతో ప్రజలకు మంచి సేవలు అందించాలన్నారు. ముందుగా ప్రజలందరికీ, అధికారులకు, సిబ్బందికి, ప్రజా ప్రతినిధులకు, గిరిజనులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు ఐటీడీఏ పివో తెలియజేయడం జరిగింది. అదేవిధంగా వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రాజెక్ట్ అధికారికు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కేకులు కట్ చేసి, నూతన సంవత్సర క్యాలెండర్లు, డైరీలు ప్రాజెక్ట్ అధికారికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పివో మాట్లాడుతూ ప్రతి గ్రామంలో నెట్ వర్క్ సేవలు, సకాలంలో వైద్య సేవలు, త్రాగునీరు, విద్యాభివృద్ధి, రహదారులు ఏర్పాటు చేయడానికి కృషి చేయడం జరుగుతుందని ప్రాజెక్ట్ అధికారి తెలిపారు. ముఖ్యంగా మారుమూల గ్రామాలకు రహదారులు ఏర్పాటుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు లబ్ధిదారులకు అందేవిధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. కొత్తగా పోలవరం జిల్లా రంపచోడవరం కేంద్రంగా ఏర్పాటైన సందర్భంగా ఈ ప్రాంత ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలుపుతున్నానన్నారు. నూతన జిల్లా ఏర్పాటు కావడం వలన ఈ ప్రాంత ప్రజల సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీఓ జనరల్ డి.ఎన్.వి.రమణ, గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మండయ్య, జిసిసి డివిజనల్ మేనేజర్ జయశ్రీ, పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్, డిఎల్‌డిఓ కె.కోటేశ్వరరావు, ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ సూర్య ప్రకాశం, డిఎం అండ్ హెచ్ఓ పి.సరిత, ఏజెన్సీ డీఈవో వై.మల్లేశ్వరరావు, వెలుగు ఏపిడి దేగలయ్య, పిహెచ్ఓ దేవదానం, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఐ.శ్రీనివాసరావు, తాసిల్దార్ పి.బాలాజీ, ఎంపీడీవో ప్రసాద్, ఉపాధి హామీ పథకం ఎపిడి విశ్వనాథ్ శ్రీనివాస్, ట్రెజరీ అధికారి కుమార్, సిడిపిఓలు కె.ఉమా, క్రాంతి కుమారి, శాంతి కుమారి, ప్రత్యూష లక్ష్మి, ఏటిడబ్ల్యూఓలు జి.శంభుడు, కృష్ణమోహన్, వైద్యాధికారులు, తాసిల్దార్లు, డిప్యూటీ తాసిల్దార్లు, ఎంపీడీవోలు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.





## శ్రీ గురుదత్త షిరిడి సాయిబాబా వారికి విశేష పూజలు

**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** రాజవొమ్మంగిలో కొలువై వున్న శ్రీ గురు దత్తా షిరిడి సాయి బాబావారికి భక్తులు విశేష పూజలు శేశారు. గురువారం తెల్లవారుజాము నుండి భక్తులు సాయిబాబాను దర్శించుకున్నారు.

గురువారం సాయిబాబాకు ప్రీతికరమైన రోజు కావడం అలానే కొత్త సంవత్సరంలో తొలి రోజు కావడం వల్ల అధిక సంఖ్యలో భక్తులు బాబావారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఆలయ పురోహితులు భానుమూర్తి పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం భక్తులు విరాళాలతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# ఈ నెల 13,14,15 తేదీల్లో కోనసీమ సంక్రాంతి ఉత్సవ్ - 2026

**– కోటిపల్లి రేవు పెర్రిలో లోగో ఆవిష్కరించిన మంత్రి సుభాష్**



**కె.గంగవరం, మేజర్ న్యూస్ :** సంతోషాలకు స్వర్గసీమ... ఆనందాలకు చిరునామా మన కోనసీమ అనే నినాదంతో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 13,14, 15 తేదీల్లో రామచంద్రపురంలోని వి.ఎస్.ఎమ్. కళాశాలలో కోనసీమ సంక్రాంతి ఉత్సవ్–2026 నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ వెల్లడించారు. ఈ సందర్భంగా కోటిపల్లి రేవులోని ఫెర్రీలో గోదావరి అందాలు మధ్య ఘనంగా సంక్రాంతి ఉత్సవ్ లోగో మంత్రి సుభాష్, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం చేతుల మీదుగా ఆవిష్కరించారు. కోనసీమ అందాలు, గోదావరి మమకారాలు, మన సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా నిర్వహించనున్న ఈ కోనసీమ సంక్రాంతి ఉత్సవ్ సంబరాలు ప్రజలను ఎంతగానో అరవిస్తాయని పేర్కొన్నారు. మూడు రోజులపాటు జరగనున్న ఈ ఉత్సవాలను సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా నిర్వహించడం అభినందనీయమన్నారు. గత ఏడాది కూడా మూడు రోజులపాటు ఈ తరహా ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ తెలుగువారి పెద్ద పండుగ సంక్రాంతి అని, ఈ పండుగకు కోనసీమ పెట్టింది పేరని అన్నారు. మన సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించేలా, అన్ని వర్గాల ప్రజలను అలరించేలా మూడు రోజులపాటు వివిధ రకాల పోటీలు, జబర్దస్త్ టీం షోలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలుతో సంక్రాంతి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశ విదేశాల్లో ఉన్న తెలుగువారంతా సంక్రాంతికి కోనసీమకు తరలివస్తారని, పచ్చని ప్రకృతి ఒడిలో పండుగను ఆనందంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ లోగో ఆవిష్కరణ కార్యక్రమంలో పలువురు అధికారులు పప్పుల మసేను వెంకన్న, కర్రి చిట్టిబాబు, సలాది నాయుడు మాస్టర్, చందమామ వాసు, కంచుమర్తి బాబురావు, ఆకేటి శ్రీకృష్ణ, రాజు, వసంత్, చీకట్ల సోమేష్, పెమ్మడి బీబీ సత్తిబాబు, సాపిరెడ్డి విశ్వనాథ బాలాజీ, గాలి మకర జ్యోతి, ఒప్పిశెట్టి నారాయణరావు, అవసరాల వెంకటరమణ, పలువురు జానపద కళాకారులు, విద్యార్థులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికతతో విరాజిల్లిన వాడపల్లి క్షేత్రం

**– నిత్యాన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం**





**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి ఆలయానికి భక్త జనం పోటెత్తారు. దీంతో వాడపల్లి క్షేత్రం ఆధ్యాత్మికతతో విరాజిల్లింది. నూతన సంవత్సరం సందర్భంగా భక్తజనం స్వామివారిని దర్శించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం గోపూజ, లక్ష్మీ ఐశ్వర్య హోమం, అష్టోత్తర పూజలు, బాల భోగం, కళ్యాణం, నివేదన, పవళింపు సేవ తదితర కార్యక్రమాలను అర్చక స్వాములు వైభవ్పేతంగా నిర్వహించారు. నిత్య అన్నదాన పథకానికి మహారాష్ట్ర, రాయఘడ్ జిల్లా, నావి ముంబై, ఖార్ఘర్ కు చెందిన వాడపల్లి రామ ప్రసాద్, సుజాత ప్రసాద్ దంపతులు, వారి కుటుంబ సభ్యులు రూ.1,20,116లు విరాళంగా సమర్పించారు. వీరికి అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దాతలకు చైర్మన్ ముదునూరు వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, సిబ్బంది, అర్చకులు స్వామివారి చిత్రపటాన్ని అందించారు.

## వాకలపూడి సూరిబాబు ఇక లేరు





**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండలంలోని వద్దిపర్రు గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు వాకలపూడి సూరిబాబు (69) గురువారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు.

ఈయన ప్రస్తుతం పులిదిండి వద్దిపర్రు తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇన్చార్జిగా వ్యవహరిస్తున్నారు. గతంలో సొసైటీ అధ్యక్షుడిగాను, గ్రామ పార్టీ అధ్యక్షుడిగాను వివిధ పదవులు నిర్వహించి గుర్తింపు తెచ్చుకున్నారు. ఈయన మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

ఆయన మృతి పట్ల కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, సర్పంచ్ నీటి సంఘం అధ్యక్షులు జుజ్జవరపు శ్యామల హరిబాబు, వాడపల్లి దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు, క్లస్టర్ ఇంచార్జ్ ముల్లపూడి భాస్కరరావు, మండల టిడిపి అధ్యక్షులు కూసం పూడి రామకృష్ణంరాజు, జిల్లా ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షులు కరుటూరి నరసింహారావు, మాజీ ఎంపీపీ పి.ఎస్.రాజు, సొసైటీ అధ్యక్షులు తోటకూర సుబ్బరాజు, ముదునూరి రాంబద్ర రాజు, తెలుగు యువత అధ్యక్షులు వెచ్చ అనిల్, నాయకులు దొడ్డపనేని త్రినాధరావు, నరాల శెట్టి వెంకన్న, చిటికెన సత్యనారాయణ, తోట రజిని, నాగిరెడ్డి సత్యనారాయణ, దండు సీతారామరాజు తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

# ప్రజలకు మరింత చేరువగా పోలీస్ సేవలు

- జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్
- కాకినాడ పోలీస్ కార్యాలయంలో వైభవంగా నూతన సంవత్సర వేడుకలు
- సిబ్బందికి దిశానిర్దేశం



**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్యబ్యూరో :** శాంతిభద్రతల పరిరక్షణలో కాకినాడ జిల్లా పోలీస్ యంత్రాంగం సరికొత్త ఆశయాలతో నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టింది. జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ ఐపీఎస్ ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. జిల్లా స్పెషల్ బ్రాంచ్ మరియు ఏఆర్ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వేడుకల్లో ఎస్పీ కేక్ కట్ చేసి, సిబ్బందికి శుభాకాంక్షలు తెలుపుతూ పండుగ వాతావరణాన్ని నింపారు.

**ప్రజానుకూల పోలీసు వ్యవస్థే లక్ష్యం..**

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బిందు మాధవ్ పోలీసు అధికారులకు, సిబ్బందికి కీలక దిశానిర్దేశం చేశారు. “నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలకు మరింత మెరుగైన, సమర్థవంతమైన సేవలు అందించడమే మన లక్ష్యం కావాలి. బాధితులు పోలీస్ స్టేషన్‌కు వచ్చినప్పుడు వారికి స్నేహపూర్వక వాతావరణంలో త్వరితగతిన న్యాయం జరిగేలా చూడాలి. పోలీస్ శాఖ ప్రతిష్టను పెంచేలా ప్రతి అధికారి బాధ్యతతో పని చేయాలి” అని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, క్షేమంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

**కదలివచ్చిన పోలీస్ యంత్రాంగం..**

వేడుకల్లో భాగంగా జిల్లాలోని వివిధ విభాగాల అధికారులు ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు, పూలమొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.కాకినాడ ఎస్డీపీఓ దేవరాజ్ మనీష్ పాటిల్ ఐపీఎస్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ ఎస్.శ్రీనివాసరావు, ఎస్బీ డీఎస్పీ కె.వి.సత్యనారాయణ, పెద్దాపురం ఎస్డీపీఓ డి.శ్రీహరి రాజు, ఏఆర్ డీఎస్పీ వి.శ్రీహరిరావు, వివిధ విభాగాల ఆర్ఐలు, సీఐలు, ఎస్సైలు మరియు కార్యాలయ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**విశేషం :** ఆడంబరాల కంటే బాధ్యతకే ప్రాధాన్యతనిస్తూ, నూతన సంవత్సరంలో నేరరహిత జిల్లాగా మార్చడమే లక్ష్యంగా పోలీస్ యంత్రాంగం కంకణం కట్టుకోవడం విశేషం.

# కలెక్టర్ విజ్ఞప్తికి స్పందించిన కార్పొరేషన్ ఉద్యోగులు

- సంక్షేమ వసతి గృహాల కోసం రూ.50 వేల విరాళం




**కాకినాడ, మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ షణ్మోహన్ విజ్ఞప్తికి స్పందిస్తూ కాకినాడ నగరపాలక సంస్థ ఉద్యోగులంతా ఔదార్యాన్ని చాటుకున్నారు. ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గురువారం కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సంక్షేమ వసతి గృహాల్లో కనీస వసతుల కల్పనకు అవసరమైన రూ.50 వేల రూపాయల చెక్కును అందజేశారు.

ఈ సందర్భంగా నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.సత్యనారాయణ, అదనపు కమిషనర్ కేటి సుధాకర్, డిప్యూటీ కమిషనర్ కే.శ్రీనివాస్, ఎస్ఈపీ వెంకట్రావు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీ చరణ్, డీసీపీ కృష్ణారావు, ఏసీపీ శ్రీధర్, స్మార్ట్ సిటీ ఏఈ సత్య తదితరులు జిల్లా కలెక్టర్ షణ్మోహన్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కలెక్టర్ పిలుపు మేరకు సంక్షేమ వసతి గృహాలకు కనీస సదుపాయాలు కల్పించే కార్యక్రమంలో భాగస్వాములవ్వడం గర్వకారణమని పేర్కొంటూ, కార్పొరేషన్ ఉద్యోగులంతా కలిసి ఈ విరాళాన్ని అందజేశారు. ఈ ఔదార్యానికి జిల్లా కలెక్టర్ కార్పొరేషన్ ఉద్యోగులను అభినందించారు.

# మంత్రి కందుల దుర్గేష్‌కు అభినందనల వెల్లువ

- నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు భారీగా తరలివచ్చిన ప్రజలు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు



**పెరవలి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కందుల దుర్గేష్ కు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు జనవరి 1 వ తేదీ గురువారం ప్రజలు భారీగా తరలివచ్చారు. మంత్రి క్యాంపు కార్యాలయం సమీపంలోని గ్రీన్ పార్క్ సిటీలో ఏర్పాటు చేసిన వేదిక వద్దకు ప్రజలు, నాయకులు భారీ ఎత్తునతరలివచ్చి మంత్రి దుర్గేష్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2026 నూతన సంవత్సరారంభం సందర్భంగా నియోజకవర్గ ప్రజలతో పాటు ఉమ్మడి గోదావరి జిల్లాల నుండి అభిమానులు, కార్యకర్తలుప్రత్యేకించి జిల్లా ఉన్నతాధికారులు, స్థానిక మున్సిపల్ అధికారులు మరియు వివిధ శాఖల సిబ్బంది మంత్రిని కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా జనసేన, తెలుగుదేశం, బీజేపీ కూటమి నాయకులు, కార్యకర్తల కు మంత్రి దుర్గేష్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ గడిచిన ఏడాది కాలంలో నియోజకవర్గ అభివృద్ధికి రూ. 400 కోట్లకు పైగా నిధులతో చేపట్టిన పనులను ప్రస్తావిస్తూ, రానున్న రోజుల్లో నిడదవోలును అన్ని రంగాల్లో మరింత ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. పర్యాటక రంగంలో నిడదవోలుకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. 2026 అందరికీ సత్ఫలితాలు ఇచ్చే సంవత్సరం కావాలని ఆకాంక్షించారు. రాష్ట్రం సంక్షేమం, అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. కేంద్ర సహకారం, సీఎం, డిప్యూటీ సీఎంల నాయకత్వంలో 2026లో కూటమి ప్రభుత్వం మెరుగైన సేవలందిస్తుందని తెలిపారు.

చేసే ప్రతి పనిలో అందరికీ విజయం చేకూరాలని దేవుణ్ణి ప్రార్థించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తోందని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. 2047 నాటికి కేంద్రంలో వికసిత్ భారత్ ను, రాష్ట్రంలో స్వర్ణాంధ్రప్రదేశ్‌ను సాధించడమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా తనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా మంత్రి దుర్గేష్ ధన్యవాదాలు తెలిపారు.

## వైభవంగా నూతన సంవత్సర వేడుకలు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండలంలోని 17 గ్రామాల్లో గురువారం నూతన సంవత్సర వేడుకలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఇళ్లల్లో రంగవల్లులు తీర్చిదిద్ది కేక్ కట్ చేసి పంచి పెట్టారు. ఆనందోత్సవాలు వ్యక్తం చేశారు. వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయం, ర్యాలీ జగన్మోహినికేశ్వర స్వామి ఆలయాలు భక్త జనంతో శోభిల్లాయి. వాడపల్లి దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు ఇంటి వద్ద అభిమానుల కోలాహలం నెలకొంది. వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కోసి పంచిపెట్టారు. అలాగే సొసైటీ అధ్యక్షులు రాంబద్ర రాజు ఇంట్లో కూడా నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. డిసిసిబి సిబ్బంది తరలివచ్చి బొకే అందజేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కూండ అన్నపూర్ణ, ఎంపీడీవో బి.కే.ఎస్.ఎస్. వెంకట్రామన్ ను కలిసి పంచాయతీరాజ్, విద్యాశాఖ, రెవెన్యూ, పోలీసు శాఖలు వచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన చిర్ల




**రావులపాలెం, మేజర్ న్యూస్ :** 2026 సంవత్సరం ప్రజలందరికీ ఆరోగ్యం, ఆనందం, శాంతి, అభివృద్ధి తీసుకురావాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఆకాంక్షించారు. ఈ నూతన సంవత్సర వేడుకలు గోపాలపురంలోని జగ్గిరెడ్డి నివాసం వద్ద అంబారాన్ని అంటిన విధంగా జరిగాయి. రాజకీయ నాయకులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సామాన్య ప్రజలు వేలాదిగా తరలివచ్చి జగ్గిరెడ్డిని కలుసుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. “2026 నూతన సంవత్సరం ప్రజల పాలనకు, ప్రజాస్వామ్య విలువలకు మరింత బలాన్నిచ్చే సంవత్సరం కావాలి. పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేసే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడుతూ, ప్రతి ఇంటికీ న్యాయం చేకూర్చే దిశగా ముందుకు సాగుతుంది. ప్రజల నమ్మకమే మా బలం, ప్రజల ఆశయాలే మా మార్గదర్శకం” అని స్పష్టం చేశారు.

## శ్రీ సత్యదేవుని దర్శించుకున్న గుజరాత్ హైకోర్టు చీఫ్ జస్టిస్ సునీత అగర్వాల్



**అన్నవరం, మేజర్ న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారిని గుజరాత్ హైకోర్టు చీఫ్ జస్టిస్ సునీత అగర్వాల్ దర్శించుకున్నారు. వీరికి దేవస్థానం డిప్యూటీ కమిషనర్ బాబురావు, ఏఇఓ దామెర కృష్ణారావు, ఆలయ విభాగం అధికారి గణపతి ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. దర్శనం అనంతరం వేద పండితులు వేద ఆశీస్సులు అందజేయగా డిప్యూటీ కమిషనర్ బాబురావు శ్రీ స్వామివారి శేష వస్త్రమును, శ్రీ స్వామివారి ప్రసాదమును, శ్రీ స్వామివారి చిత్ర పటమును అందజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఆర్ భాస్కర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జీవిత ఆశయం సాధించడానికి ఆధ్యాత్మిక జ్ఞానశక్తి అవసరం

**– విశ్వవిజ్ఞాన ఆధ్యాత్మిక పీఠాధిపతి ఉమర్ ఆలీషా**

**పిఠాపురం, మేజర్ న్యూస్ :** జీవిత ఆశయం సాధించడానికి మానసిక శక్తి, మనోధైర్యం, మానసిక సంకల్పంతో కూడిన ఆధ్యాత్మిక తాత్విక జ్ఞాన శక్తి అవసరం అని శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠాధిపతి డా. ఉమర్ ఆలీషా అన్నారు. ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జనవరి 1వ తేదీ గురువారం ఉదయం 9:30 గంటలకు నూతన ఆశ్రమ ప్రాంగణంలో నిర్వహించిన జ్ఞాన మహా సభలో పీఠాధిపతి అనుగ్రహ భాషణం చేశారు. మనసును స్థాయి పరుచుకునే తత్వము ఆధ్యాత్మిక తత్వమని, మన జీవితంలో ఏర్పడుతున్న చిన్న చిన్న వివాదాల నుండి తొలగి, నిరంతరం సుఖసంతోషాలతో జీవించడానికి మంచి చెడుల విశ్లేషణతో కూడిన మానసిక స్థితిని ఆధ్యాత్మిక తత్వం ద్వారా ఏర్పరచుకోవాలని ప్రబోధించారు. మానవత్వాన్ని బోధించేదే మతం అని, మానవత్వాన్ని హరించేది మతం కాదు, రాక్షసత్వం అని అభివర్ణించారు. మనసును తాత్విక జ్ఞాన శక్తితో నింపుకోవడానికి సద్గురు మార్గంలో త్రయీ సాధన ఆచరించాలని ప్రబోధించారు. పర్యావరణ పరిరక్షణ నిమిత్తం గురు దక్షిణగా ప్రతి ఒక్కరూ మూడు మొక్కలు నాటి ప్రకృతిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమ ముఖ్య అతిథిగా అమెరికా నుండి విచ్చేసిన శ్రీ కిరణ్ ప్రభ మాట్లాడుతూ... ఈ పీఠం నిర్వహిస్తున్న బాలవికాస్ కార్యక్రమాలను కొనియాడారు. సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కొండా నరసింహారావు, అలివేలు మంగాదేవి దంపతుల శంఖారావంతో సభ



ప్రారంభమైంది. తాత్విక బాల వికాస్ చిన్నారులు ప్రసంగాలు అలరించాయి. సంగీత విభావరి కీర్తనలు రంజింప చేశాయి. మహిళా యువతకు డ్రెస్ పంపిణీ చేశారు. దంగేటి రామకృష్ణ సహకారంతో ధాన్యపు కుచ్చులు పంపిణీ చేశారు. నూతనంగా 105 మంది సద్గురువర్యుల నుండి మహా మంత్రోపదేశం పొందారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ సభ్యులు ఏ.వి.వి. సత్యనారాయణ, పింగళి ఆనంద్ కుమార్, రేఖ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం





**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** భార్యను పుట్టింటి దగ్గర దింపి, తిరిగి స్వగ్రామానికి మోటార్ బైక్‌పై వెళ్తూ రోడ్డు ప్రమాదానికి గురైన ఒక గిరిజన యువకుడు మృతి చెందాడు. రంపచోడవరం మండలం సుద్దగొమ్ము గ్రామం వద్ద మలుపులో ఈ ప్రమాదం గురువారం మధ్యాహ్నం జరిగింది. ఈ ప్రమాదంలో రంపచోడవరం మండలం దేవరాతిగూడెం గ్రామానికి చెందిన సోడి దుర్గాప్రసాద్ దొర తీవ్ర గాయాలు పాలవడంతో వెంటనే సమీపంలోని నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, అక్కడి నుండి రంపచోడవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే పరిస్థితి విషమించడంతో మార్గం మధ్యలోనే దుర్గాప్రసాద్ దొర మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. దుర్గాప్రసాద్ దొర భార్యను గొట్లగూడెం గ్రామానికి తీసుకువెళ్లి తిరిగి మోటార్ బైక్‌పై స్వగ్రామానికి వెడుతూ రోడ్డు ప్రమాదానికి గురైనట్లు తెలిసింది. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం రంపచోడవరం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. రంపచోడవరం పోలీసులు ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎలక్ట్రికల్ రివైండింగ్ ప్లంబింగ్ వర్కర్స్ సమావేశం



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురం పట్టణం ది"ఎలక్ట్రికల్ రివైండింగ్ ప్లంబింగ్ వర్కర్స్ యూనియన్ నెలవారి సమావేశం గురువారం అధ్యక్షులు వియ్యపు రమణ రాజు ఆధ్వర్యంలో జరిగింది. సిఐటియు పిఠాపురం పట్టణ కార్యదర్శి కుంచే చిన్న, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కర్ణం విశ్వనాథం పాల్గొని భవన నిర్మాణ కార్మికులకు నూతనంగా మంజూరైన గుర్తింపు కార్డులను కార్మికులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి కమిటీ సభ్యులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరాలు గడుస్తున్నా సంక్షేమ బోర్డు ద్వారా కార్మికులకు క్లెయిమ్‌లు ఇవ్వకపోవడం దారుణమని, ఇప్పటికైనా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టి సారించి కార్మికులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యక్షులు సూరవరపు గణేష్ మాట్లాడుతూ భవన నిర్మాణ వెల్ఫేర్ కార్డులు రెన్యూవల్ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బందారు నాగ శ్రీనివాస్, క్యాషియర్ వేల్పుల బుజ్జి, సహాయ కార్యదర్శి వై సత్య శ్రీనివాస్, యూనియన్ సలహాదారులు పెద్దిరెడ్డి నందబాబు, కమిటీ సభ్యులు రాయుడు పాపారావు, కోట సత్తిబాబు, దూనబోయిన సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురం జనసేన పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్ఆర్ బి హెచ్ ఆర్ క్రీడా ప్రాంగణంలో ని నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు తుమ్మల రామస్వామి (బాబు)నిపాల్గొని పిఠాపురం నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా తుమ్మల రామస్వామి (బాబు) మాట్లాడుతూ...
డిప్యూటీ సీఎం, స్థానిక శాసనసభ్యులు పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గానికి శాశ్వత ఎమ్మెల్యేగా ఉండాలని పిఠాపురం ప్రజలు కోరుకుంటున్నట్లు తెలిపారు. పవన్ కళ్యాణ్ సారథ్యంలో పిఠాపురం నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకు వెళ్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, అధికారులు పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## టెంట్ వేసి... మద్యం అమ్మకాలు

**– పిఠాపురంలో మద్యం వ్యాపారి సరికొత్త ఆలోచన**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** నూతన సంవత్సరం సందర్భంగా కస్టమర్లు ఆకర్షించేందుకు ఒక మద్యం వ్యాపారి నూతన వరవడికి శ్రీకారం చుట్టాడు. నూతన సంవత్సరం వేళ తమ వ్యాపారాన్ని మరింత ఎక్కువగా సాగించేందుకు వస్త్ర దుకాణాలు, బిర్యానీ హోటళ్లు, పూల దుకాణాలు తమ షాపుల ఎదుట టెంట్ వేసి, రకరకాల ఆఫర్లు పెట్టి మరీ... కస్టమర్లను తమ దుకాణానికి వచ్చేలా చేసుకుంటారు. అందరూ టెంట్లు వేసి మరీ వ్యాపారం సాగిస్తున్నారు. తాను కూడా టెంట్ వేస్తే తప్పేంటి అనుకున్నాడో ఏమో...! అనుకున్నదే తడవుగా తన మద్యం దుకాణం ఎదుట భారీ టెంటు వేశాడు. అలాగని ఆఫర్లు ఏమైనా ఇచ్చాడు అంటే అది పొరపాటే. టెంట్ ఖర్చులు కూడా వినియోగదారుల మీద వేసేలా... బాటిల్‌కి అదనంగా రూ. 10 నుండి 20 వసూలు చేస్తున్నారని మందు బాబులు గగ్గోలు పెట్టడం కొసమెరుపు. మద్యం దుకాణం ఎదుట టెంట్ చూసిన ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

# పిఠాపురం ప్రజల కోసం నిరంతరం పనిచేశా

**– టిడిపి అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ**

**పిఠాపురం, మేజర్ న్యూస్ :** గత 23 సంవత్సరాలుగా పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధి కొరకు, పిఠాపురం ప్రజలకు కొరకు నిరంతరం పనిచేశానని టిడిపి అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ అన్నారు. పిఠాపురం స్థానిక చిన్నమాంబ పార్కు వద్ద ప్రైవేటు ప్రాంగణంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. పిఠాపురం ప్రజానీకానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 24 వ ఏడాది నూతన సంవత్సర వేడుకలు పిఠాపురం పట్టణంలో ఎంతో ఘనంగా జరుపుకుంటున్నామని, కూటమి ప్రభుత్వంలో పిఠాపురం ఎంతో అభివృద్ధి చెందుతుందని, ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పిస్తున్న తమ నాయకుడు చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. తాను ఎమ్మెల్యేగా పనిచేసిన 2014 – 19 లో రూ.2800 కోట్ల రూ.లతో పిఠాపురాన్ని అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. పిఠాపురం ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, తెలుగుదేశం పార్టీ శ్రేణులకు అండగా ఉంటానని అన్నారు. ఈ



కార్యక్రమంలో అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, యువత మహిళలు పాల్గొని తమ నాయకుడు వర్మకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## నూతన సంవత్సర వేడుకలు సందర్భంగా విద్యుత్తు ఉద్యోగుల వితరణ

**ఏలూరు,మేజర్‌న్యూస్:** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని గురువారం కలెక్టరేట్లో విద్యుత్ అధికారులు, ఉద్యోగులు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్విచే హాస్టల్ పిల్లలకు దుప్పట్లు అందజేశారు.ఈ సందర్భంగా ఎస్ఈ పి.సాల్మన్ రాజుని, అధికారులను ఉద్యోగులను కలెక్టర్ వెట్రిసెల్వి అభినందించారు.అలాగే వినియో గదారుల సేవలలో మీరు ముందున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కెఎం అంబేద్కర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి రాజ కుమార్,ఏఈలు కే రాంబాబు పి సంజయ్,నాయకులు తురగా రామకృష్ణ, భూక్య నాగేశ్వరరావు, వి రాము పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ కొమ్మన సతీష్‌కు ఘన సన్మానం

**- నూతన సంవత్సర వేళ మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రశంసలు**



**రామచంద్రపురం,మేజర్‌న్యూస్ :** 2026 నూతన సంవత్సర వేడుకల సందర్భంగా, జర్నలిస్ట్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మరియు సూర్య పేపర్ బ్యూరో సీనియర్ జర్నలిస్ట్ కొమ్మన సతీష్ ని ఆంధ్రప్రదేశ్ కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఘనంగా సన్మానించారు.

**ముఖ్య విశేషాలు :గౌరవం :** సతీష్‌కి శాలువా కప్పి, జ్ఞాపికతో మంత్రి సుభాష్ మరియు వాసంశెట్టి సత్యం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వాసంశెట్టి సత్యం గౌరవించారు.

**మంత్రి వ్యాఖ్యలు :** "విలువలతో కూడిన జర్నలిజం చేస్తూ, ప్రజలకు మరియు ప్రభుత్వానికి మధ్య వారధిలా నిలుస్తూ కొమ్మన సతీష్ అక్షర సేద్యం చేస్తున్నారు. సమాజాభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర కీలకమైనది" అని మంత్రి కొనియాడారు.

**సేవలు :** జర్నలిస్టుల సంక్షేమం కోసం సతీష్ చేస్తున్న కృషిని ఈ సందర్భంగా నేతలు ప్రత్యేకంగా ప్రస్తావించారు.

# గొల్లపూడి త్రిమూర్తులు పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు రగ్గులు, దుప్పట్లు పంపిణీ



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ఏలేశ్వరం పట్టణంలోని వృద్ధులకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు గొల్లపూడి త్రిమూర్తులు పుట్టినరోజు సందర్భంగా గురువారం దుప్పట్లు, రగ్గులు పంపిణీ చేశారు. ఈ మీడియాతో సందర్భంగా త్రిమూర్తులు మాట్లాడుతూ పట్టణంలోని సుమారు 50 మంది వృద్ధులకు దుప్పట్లు రగులు పంపిణీ చేయడం జరిగిందని, అలాగే సొసైటీ ఆఫీస్ వద్ద ఎప్పటినుంచో అనారోగ్యంతో బాధపడుతున్న అచ్చిబాబుకు బియ్యం, నిత్యవసర వస్తువులు ఇవ్వడం జరిగిందన్నారు.

ఇలా చేయడం వల్ల మనసుకు చాలా ఆనందంగా ఉందని, మానవసేవే మాధవసేవ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్చి చైర్మన్ వాగు రాజేష్,బుగత శ్రీనివాస్, వివేకానంద సేవాసమితి సభ్యులు, డొక్క సీతమ్మ సేవా సమితి సభ్యులు, వాగు బద్రిస్, పసుపులేటి శ్రీను, నానాజీ, రాకేష్, బుజ్జిబాబు, ప్రసాద్, నాలం శ్రీను, శంకర్, సిరి కృష్ణ, గోవిందు, పి.రాజు, దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల్లో రాజకీయాలు తగదు

- మంత్రి వాసంశెట్టి సుభాష్ హితవు
- ద్రాక్షారామ కపాలేశ్వరుని దర్శించుకున్న మంత్రి..
- 6 గంటల్లోనే నిందితుడిని పట్టుకున్న పోలీసులకు అభినందనలు!



"దైవ సన్నిధిలో రాజకీయం తగదని, పవిత్రమైన ఆగమ శాస్త్రాలను విమర్శల పేరుతో కించపరచవద్దని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రతిపక్షాలకు గట్టి హెచ్చరిక జారీ చేశారు. ద్రాక్షారామ క్షేత్రంలో కపాలేశ్వరుని శివలింగం ఘటనపై వైకాపా నాయకులు చేస్తున్న విష ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఘటన జరిగిన ఆరు గంటల లోపే నిందితుడిని పట్టుకుని కూటమి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకుంటే.. గతంలో అంతర్వేది రథం దగ్ధం వంటి ఘటనలపై ఉదాసీనంగా వ్యవహరించిన వారు నేడు వేదాల గురించి మాట్లాడటం 'దెయ్యాలు వేదాలు వల్లించినట్లు' ఉందని ఎద్దేవా చేశారు. పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించిన పునఃప్రతిష్టను తూతూ మంత్రమని విమర్శించడం కేవలం ప్రజలను తప్పుదారి పట్టించడమేనని, ఆలయ పవిత్రతను భంగపరిచే విద్వేష రాజకీయాలకు భీమేశ్వరుని సాక్షిగా చరమగీతం పాడుతామని మంత్రి స్పష్టం చేశారు."

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :**

దక్షిణ కాశీగా పేరుగాంచిన ద్రాక్షారామ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలోని కపాలేశ్వర స్వామి శివలింగం ఘటనపై రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ స్పందించారు. నూతన సంవత్సరం సందర్భంగా గురువారం ఆయన స్వామివారిని దర్శించుకుని, కపాలేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, పవిత్రమైన పుణ్యక్షేత్రాలలో రాజకీయ విమర్శలు చేయడం సమంజసం కాదని వైసీపీ నాయకులకు హితవు పలికారు.

**ఆరు గంటల్లోనే నిందితుడి అరెస్ట్**

శివలింగం విచ్ఛిన్నమైన ఘటన తనను ఎంతో కలిచివేసిందని మంత్రి పేర్కొన్నారు. "ఘటన తెలిసిన వెంటనే యంత్రాంగాన్ని అప్రమత్తం చేశాం. పోలీసుల సమర్థత వల్ల కేవలం 6గంటల వ్యవధిలోనే నిందితుడిని పట్టుకోగలిగాం" అని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో అంతర్వేది రథం దగ్ధం వంటి ఘటనల్లో నిందితులను పట్టుకోవడంలో జరిగిన జాప్యాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం హిందూ ధర్మ పరిరక్షణకు, భక్తుల మనోభావాలను కాపాడటానికి కట్టుబడి ఉందన్నారు.

**శాస్త్రోక్తంగానే పునఃప్రతిష్ట..**

శివలింగ పునఃప్రతిష్ట తూతూ మంత్రంగా జరిగిందన్న విమర్శ లను మంత్రి తీవ్రంగా ఖండించారు. "వేద పండితులు, ఆగమ శాస్త్ర కోవిదుల పర్యవేక్షణలో అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రతిష్ట జరిగింది. పండితుల నిర్ణయాల కంటే వైసీపీ నాయకులకే వేదాలు ఎక్కువగా తెలుసా?" అని ప్రశ్నించారు. ప్రజల్లో అనవసర అపోహలు సృష్టించి విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేయవద్దని ఆయన కోరారు.

**పరమశివుని సన్నిధిలో విష ప్రచారం వద్దు**

రాజకీయ ప్రయోజనాల కోసం దైవ కార్యాలను వాడుకోవడం సరికాదని, పరమేశ్వరుని సన్నిధిలో అందరూ సమానమేనని మంత్రి అన్నారు. విష ప్రచారాలకు స్వస్తి పలికి, భక్తిభావంతో నడుచుకోవాలని సూచించారు. ఈ నూతన సంవత్సరంలో రాష్ట్ర ప్రజలందరూ ఆ భీమేశ్వరుని ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, కూటమి పార్టీల నాయకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

**విశ్లేషణ :** మంత్రి సుభాష్ వ్యాఖ్యలు ఆలయ పవిత్రతను కాపాడటంతో పాటు, రాజకీయ విభేదాలను పక్కన పెట్టి ఆధ్యాత్మికతను గౌరవించాలనే సందేశాన్ని ఇచ్చాయి.

## జిల్లా నూతన డిప్యూటీ డైరక్టరుగా రామచంద్రరావు

**- డి.నాగార్జున స్థానంలో పూర్తి అదనపు బాధ్యతలు**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** సమాచార పౌర సంబంధ శాఖ, కాకినాడ జిల్లా నూతన డిప్యూటీ డైరక్టరు మరియు డిఐపిఆర్ఓగా ఆర్.వి.ఎస్. రామచంద్రరావు గురువారం ఉదయం పూర్తి అదనపు బాధ్యతలు చేపట్టారు. ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాల్లో సమాచార శాఖలో వివిధ హోదాలలో ఆయన సేవలు అందించారు. ప్రస్తుతం రాజమహేంద్రవరం స్టేట్ ఇన్ఫర్మేషన్ సెంటర్ అసిస్టెంట్ డైరక్టరుగా పనిచేస్తున్న రామచంద్రరావు గత నెల 31వ తేదీన పదవీవిరమణ చేసిన డి.నాగార్జున స్థానంలో పూర్తి అదనపు భాద్యతలపై కాకినాడ డిప్యూటీ డైరక్టర్‌గా నియమితులైయ్యారు. పదవీ బాద్యతలు చేపట్టిన ఆయనకు పదవీ విరమణ చేసిన డిడి డి.నాగార్జున, కార్యాలయ సిబ్బంది అభినందలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది, మీడియా సహకారంతో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై విస్తృత ప్రచారం కల్పించి ప్రజలు సద్వినియోగం చేసుకునేలా కృషి చేస్తానన్నారు. అలాగే జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హులైన వారందరికీ సత్వరం, సమగ్రంగా అందేలా కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఆయన కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, డిఆర్ఓలను మర్యాద పూర్వకగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు.

## వెంకన్న సన్నిధిలో సినీ నటులు సంతోష్ శోభన్



ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారిని గురువారం సినీ నటులు సంతోష్ శోభన్ మరియు వారి కుటుంబ సభ్యులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వీరికి ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి వారి విశిష్టత గురించి వివరించి స్వామివారి చిత్రపటాన్ని అందించారు.

## ఉమ్మిడి వెంకట్రావు స్వగృహంలో నూతన సంవత్సర వేడుకలు



**ఏలేశ్వరం,మేజర్‌న్యూస్ :** ఏలేశ్వరం పట్టణంలోని షిరిడినగర్‌లో బిజెపి కాకినాడ జిల్లా పూర్వ ఉపాధ్యక్షుడు, యు వి ఆర్ గ్రూప్ కంపెనీ చైర్మన్ ఉమ్మిడి వెంకట్రావు స్వగృహంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా గురువారం నిర్వహించారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలోని నాలుగు మండలాల బిజెపి పార్టీ వివిధ హోదాలలో ఉన్న నాయకులు,యు వి ఆర్ కంపెనీ సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో రౌతులపూడి మండలం ప్రెసిడెంట్ లౌడ్ శ్రీను, మాజీ ప్రెసిడెంట్ ఊట శ్రీను, ఏలేశ్వరం మండలం నాయకులు గరికి నాగు, ప్రత్తిపాడు మండల ప్రధాన కార్యదర్శి నానిబిల్లి శ్రీనివాస్, ఏసుబాబు, గణేష్, ఎనుముల రాజా తదితరులు పాల్గొన్నారు.